RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 244 పేజీలు - 08 గురువారం 30 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

## - కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 29:** ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను మిగతా2లో...

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

● వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం ● విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం ● పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్ ● బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 29:** వాడీవేడీ చర్చలు.. విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన మిగతా2లో...

## గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

ఉత్పాదక సామరథ్యం మెరుగు పర్చాలి

చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ కమిటీతో సిఎస్ చర్చలు



2లో

# పులుల సంరక్షణ మన బాధ్యత

- భూమ్మీద జీవించే హక్కు సమస్త జీవరాశులది
- అంతర్జాతీయ పులుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సురేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 29:** పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించు కుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. పులుల సంరక్షణకు

మిగతా2లో...



## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

- వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం
- దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు
- ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 29:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో మిగతా2లో...

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

పోలీస్ శాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు


మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల



2లో

## టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

- నకిలీ వెబ్‌సైట్ గుర్తించిన టిటిడి అధికారులు




**తొలి అక్షరం/తిరుమల,జూలై 29 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేరుతో సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా ఫేక్ వెబ్‌సైట్ రూపొందించి, భక్తులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు

మిగతా2లో...

## చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక బృందం భేటీ



**తొలి అక్షరం/అమరావతి,జూలై 29:** ఏపీ సీఎం చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక ప్రతినిధుల బృందం భేటీ అయింది. రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, షెంగ్ హుయ్ టెక్ తదితర

మిగతా2లో...



## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

- పర్యావరణ అనుమతులు చెల్లుబాటు
- సుప్రీంకోర్టులో ఉపశమనం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 29 :** తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర మిగతా2లో...

# ఎలనినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం

● బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు ● హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 29:** హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపో యిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు.

మిగతా2లో...

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నా మని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు. హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 29 :**రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంతో పాటు చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ, వాటి ఉత్పాదక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో షుగర్ పరిశ్రమల పునరుద్ధరణ, చెరకు పంట విస్తీర్ణం పెంపు కోసం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 86 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం గురువారం సచివాలయం లో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, చెరకు రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 12 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం 7 కర్మాగారాలు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న పరిశ్రమలు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలంటే ఏటా సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు అవసరమవుతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఉత్పత్తి అవుతోందని వివరించారు. రి పంటతో పోలిస్తే చెరకు సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. 2026?27 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన ముడి చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్టాల్ల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.మావేశంలో రైతు ప్రతినిధులు మాట్లాడుతూ, చెరకు రైతులకు కూడా వరి రైతులకు అందిస్తున్న తరహాలో టన్నుకు రూ.500 ప్రోత్సాహకం అందించాలని కోరారు. చెరకు సాగులో అధిక పెట్టుబడి, వ్యవసాయ కూలీల కొరత రైతులకు ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు. చెరకు ద్వారా చక్కెరతో పాటు ఇథనాల్, విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పులుల సంరక్షణ మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)



సంబంధించిన లఘు చిత్రాన్ని మంత్రి వీక్షించారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, పిసిసిఎఫ్ (డెవలప్ మెంట్) రత్నాకర్ జౌహరి, సిసిఎఫ్ టిజిఎస్ఎఫ్ఎ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్, సిసిఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పలువురు అటవీశాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో 'ప్రాజెక్ట్ టైగర్' ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టిందని వివరించారు.ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రా బాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వులో నీటి వనరుల అభివృద్ధి, వాటి ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కవ్వాల్ టైగర్ రిజర్వు లో పులుల సంఖ్యను వృద్ధి చేసేందుకు టైగర్ రీఇంట్రడక్షన్ ను చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వుతో అనుసంధానించి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. దీంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్ష ణపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్ర మాలను అటవీ శాఖ అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. అడవులను కాపాడుకుందామని, వన్యప్రా ణులను సంరక్షిద్దామని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందిద్దామని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్స వం సందర్భంగా పులుల సంరక్షణకు అటవీ శాఖతో పాటు, ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఉద్దేశించి 'అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజా యి తీ, సేవా భావంతో పనిచేసి భావి తరాలకు పచ్చని తెల ంగాణను అందించాలి' అని మంత్రి దిశా నిర్దేశం చేశారు.

# చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక బృందం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, ఎయిర్‌పోర్టులు, రైలు, రోడ్డు మార్గాల పటిష్ఠమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ తదితర అంశాలను తైవాన్ బృందానికి సీఎం వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఐటీ, అడ్వాన్సుడ్ మాన్యుఫాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వారికి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు జారీ చేయటంతో పాటు పూర్తిస్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 29:** తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ఁ÷ర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్) 1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ రైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది. దరఖాస్తు చేసుకునే ముందే నోటిఫికేషన్‌లో పేర్కొన్న దేహదారుఢ్య, వైద్య ప్రమాణాలకు తాము తగినట్లుగా ఉన్నామో లేదో తెలుసుకోవడానికి సివిల్ సర్జన్‌తో పరీక్షించుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఆన్‌లైన్ అప్లికేషన్ దాఖలు చేయడానికి తెలంగాణ ఎస్సీ కేటగిరీ అభ్యర్థులు తమ ఉపకుల వర్గీకరణ స్పష్టంగా ఉండేలా కుల ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్ తెలిపారు. దరఖాస్తుల పక్రియకు సంబంధించి తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

(మొదటి పేజీ తరువాయి)

నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## ఎలనినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

# టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించారు. నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి, అర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఈ ఫేక్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసేందుకు ప్రయత్నించే భక్తుల నుంచి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఆన్‌లైన్ చెల్లింపులు సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా డిజైన్ చేయడంతో చాలామంది భక్తులు ఇది అసలైన వెబ్‌సైట్‌గా భావించి మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల విషయంలో ఇప్పటికే పలుమార్లు టీటీడీ భక్తులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం, అర్జిత సేవలు, వసతి, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు వంటి అన్ని బుకింగ్‌లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తెలియని లింకులు, అనధికార వెబ్‌సైట్లను నమ్మొద్దని టీటీడీ అధికారులు సూచించారు. వెబ్‌సైట్ అడ్రస్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా లింకులు కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారులకు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

- తొర్రూర్‌లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు
- మహా అన్నదానం కార్యక్రమం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూలై 29:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఓంకార నిలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న సాయి సంతోషి మందిరం వద్ద గురు పౌర్ణమి పురస్కరించుకొని నిర్వాహకులు వేడుకలు నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాటు చేశారు. సాయినాధునికి ఉదయం పలు రకాల పండ్లతో పాలు పెరుగు తేనె నెయ్యి పంచామృతలతో సాయినాధుడు మూలవిరాట్కు ఉత్సవ మూర్తికి ఘనంగా అభిషేకాలను చేశారు ఆలయ అర్చకులు తో పాటు వెన్నప్ప సంతోష్ శర్మ, క్రాంతి ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక గోత్రనామార్చనలు, ఉదయం సాయంత్రం రాత్రి హారతి ఆలయం ప్రాంగణంలో మధ్యాహ్నం హారతి నీరాజనం మహా అన్నదానం. ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాత్రి పల్లకి సేవ భజన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మందిరం నిర్వాహకులు తమ్మెర లక్ష్మీనరసింహారావు, శారద తమ్మెర మణికుమార్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ చిదిరాల శ్రీనివాస్ గోపారపు చంద్ర మౌళి ,డి నాగ శివప్రసాద్ , ఇమ్మడి రాంబాబు, బోనగిరి వెంకన్న, నాగేంద్ర చారి, సురేష్, తూర్పాటి శివగోపాల్, మహిళలు ఉమారాణి శోభ స్వరూప, అలివేలు, పద్మ, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు

# ఆత్మవిశ్వాసంతోనే లక్ష్యసాధన సాధ్యం: జిల్లా ఎస్పీ శబరీష్

**తొలిఅక్షరం/మహబూబాబాద్ జులై 29:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మనియంత్రణతో నిరంతరం శ్రమిస్తే జీవితంలో విజయాలు సాధించడం సులభమవుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ అన్నారు. టీఆర్ఎస్ఎంఏ ఆధ్వర్యంలో బాలాజీ గార్డెన్స్లో నిర్వహించిన విద్యార్థుల స్ఫూర్తి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 3,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన వీడియోలను ఎస్ఈడీ స్క్రీన్పై ప్రదర్శించారు. సమాజంలో బాధ్యతాయుతమైన




పౌరులుగా ఎదగాలంటే చట్టాలను గౌరవిస్తూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కష్టపడాలని, విజయానికి సెల్ఫ్ కంట్రోల్ (ఆత్మనియంత్రణ) అత్యంత కీలకమని డా. శబరీష్ తెలిపారు. యూపీఎస్సీ పరీక్షలో విజయం సాధించిన తన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, తన తండ్రే తనకు స్ఫూర్తి, మార్గదర్శి అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, పట్టుదల, లక్ష్యంపై అచంచలమైన దృష్టి ఉంటే ఏ విద్యార్థైనా ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని చెప్పారు. "100 మీటర్ల లక్ష్యాన్ని చేరుకోవాలంటే ముందుగా 1000 మీటర్ల సాధన చేయాలి" అంటూ పెద్ద లక్ష్యాలనునిర్దేశించుకోవాల్సిన అవసరాన్ని ఉదాహరణతో వివరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, మంచి స్నేహితులు, సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం విజయానికి పునాది వేస్తాయని ఎస్పీ సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించినందుకు టీఆర్ఎస్ఎంఏ ప్రతినిధులు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరా దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శ్రీకారం

**- టెండర్ దక్కించుకున్న శ్రీ శివ రామ్ & కంపెనీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**





**తొలి అక్షరం/మహేవాపూర్ , జూలై 29:** ప్రసిద్ధ శైవక్షేత్రంమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం బుధవారం పునర్నిర్మాణ కార్యక్రమంలో కీలక ఘట్టానికి నేడు శ్రీకారం చుట్టారు. పునర్నిర్మాణ పనుల టెండర్‌ను శ్రీ శివ రామ్ & కంపెనీ దక్కించుకోవడంతో, పనులు సాఫీగా, సకాలంలో పూర్తికావాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆశీర్వచనాలు నిర్వహించారు. దేవస్థానం పునర్నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ఆలయ వైభవం మరింత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, టెండర్ సంస్థ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, ఆర్&బీ శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తలు జీ. సత్యనారాయణ, ఎస్. సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజ్ చట్టాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ దాని మితపక్ష పార్టీది నీచమైన చర్య

**బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 29:** నీట్ పేపర్ లీక్‌పై రోడ్లమీద నిరసనలు తెలిపినవాళ్లు, ఐ ఎన్ డి ఐ ఏ కూటమి ఎంపీలు పార్లమెంట్‌లో పేపర్ లీక్ మాఫియాను 10 ఏళ్ల పాటు జైల్లో పెట్టే చట్టానికి 'వద్దు' అని చెప్పడం కాంగ్రెస్ పార్టీది చాలా సిగ్గుచేటు చర్యకేంద్ర ప్రభుత్వం భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేనంత కఠినమైన 'యాంటీ పేపర్ లీక్' బిల్లును సభ ముందుకు తెచ్చింది! ఈ చట్టం కింద ఏం జరుగుతుందో తెలుసా? 10 ఏళ్ల జైలు శిక్ష 10 కోట్ల రూపాయల జరిమానా ఆర్గనైజ్డ్ ముఠాలకు కనీసం 7 ఏళ్ల జైలు శిక్ష!-ఫాస్ట్ ట్రాక్ కోర్టులు కేవలం కొన్ని నెలల్లోనే కేసు విచారణను పూర్తి చేయాలి. ఇకపై ఎలాంటి అనవసర జాప్యాలు ఉండవు, శిక్షల నుంచి తప్పించుకోవడం కుదరదు! క్వశ్చన్ పేపర్ లీక్ చేసి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడాన్ని చివరకు ఒక 'క్రిమినల్ నేరం'గా పరిగణిస్తున్న చట్టం ఇది! కానీ.. ఐ ఎన్ డి ఐ ఏ కూటమి ఎంపీ లు వెల్‌లోకి దూసుకొచ్చి "వద్దు.. వద్దు.." అని అరుస్తూ రచ్చ చేశారు. కనీసం ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడానికి కూడా ఒప్పుకోలేదుఇప్పుడు భారతదేశ ప్రజలకి జవాబు చెప్పండిఇంతకాలం విద్యార్థుల భవిష్యత్తు గురించి అరుస్తూ మాట్లాడారు కదా.. మరి ఆ



భవిష్యత్తును రక్షించే చట్టాన్ని పార్లమెంట్‌లో ఎందుకు అడ్డుకుంటున్నారుపేపర్ లీక్‌లపై చర్చ కావాలని మీరే డిమాండ్ చేశారు. ప్రభుత్వం అత్యంత కఠినమైన చట్టాన్ని తెస్తే, ఇప్పుడు ఆ చర్చనే జరగకుండా మీరే బ్లాక్ చేస్తున్నారూ వీళ్లది కేవలం సెలెక్టివ్ నిరసన, సెలెక్టివ్ రాజకీయం మాత్రమే! అంతా కేవలం బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాత్రమే మాట్లాడతారు. వీళ్లకు భారతదేశ నాశనం మాత్రమే కోరుకుంటున్నారు భారతదేశం మీద ఎలాంటి ప్రేమ ఉండదు. ఎంతసేపు బిజెపి మీద బురద చల్లడం మాత్రమే పంజాబ్ విద్యాశాఖ మంత్రి విషయంలో వీళ్లు నోరు విప్పరు కర్ణాటక విద్యాశాఖ మంత్రి విషయంలో వీళ్ల నోళ్లు తెరుచుకోవుతెలంగాణ విద్యాశాఖ మంత్రి విషయంలో వీళ్ల నోళ్లు తెరుచుకోవు! నిజానికి సిజెపి వాళ్లకు ఆ విద్యార్థుల గురించి ఎలాంటి బాధా లేదు. వాళ్ల ఫోటోలను కూడా నిరసనలు అయిపోగానే రోడ్డు మీద పడేసి వెళ్లారా లేదా? పేపర్ లీక్‌ల వల్ల సంవత్సరాల సమయాన్ని నష్టపోయిన ప్రతి విద్యార్థి మీ నాటకాలను చూస్తూనే ఉన్నారు. కఠిన చట్టాల కంటే మీకు రాజకీయం, డ్రామాలే ఎక్కువైపోయాయి.. ఇదే అసలైన నిజం భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ బిల్లుని స్వాగతించాల్సిన అవసరం ఉన్నది మరొకసారి ఇలాంటి పేపర్ లీకేజీలు చేసే వాళ్ళకి వెన్నులో వణుకు పుట్టాలి అంటే ఇలాంటి చట్టాలు చాలా అవసరం దీనికి మద్దతు ఇవ్వని ప్రతిపక్ష పార్టీలన్నీ సిగ్గుతో తలదించుకోవాలి ఇలాంటి గొప్ప బిల్లుని వ్యతిరేకిస్తున్నటువంటి పార్టీలన్నిటినీ భారతదేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు రాబోయే కాలంలో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెప్తారు ఇలాంటి జాతి వ్యతిరేక చర్యలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

# గురు పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ స్వామివారికి విశేష పూజలు




**తొలి అక్షరం/మహాదేవాపూర్ జూలై 29:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ, మహామంగళహారతి నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడం విశేష ఫలితాలను ప్రసాదిస్తుందని వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల నామసంకీర్తనల మధ్య ఘనంగా నిర్వహించారు.

# ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామ నర్సరీలో పెంచిన వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు సహా సుమారు పది రకాల మొక్కలను ప్రతి ఇంటికి ఆరు చొప్పున పంపిణీ చేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా గ్రామాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వలందాస్ మహేష్ గౌడ్, వార్డు సభ్యులు బత్తుల అనుష మహేష్ గౌడ్, పాలెం వెంకటేశం గౌడ్, ముద్దం లింగస్వామి గౌడ్, దొడ్ల అండాలు శెట్టయ్య గౌడ్, దండుగల వెంకటేశం, బొమ్మని శ్రావణి స్వామి గౌడ్, రాపోలు రేణుక మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండు గౌడ్, ముద్దం మంజుల, పెండెం లక్ష్మి, గంగిరెడ్డి రజిత, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాపోల్ యాదయ్య, రమణారెడ్డి, బిక్షం రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి కలుషిత జలాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు



**500 ఎకరాల సన్నకారు రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**

**బీఎస్పీ భువనగిరి పార్లమెంట్**

**ఇంచార్జి కత్తుల కాన్షీరామ్**

**తొలి అక్షరం/రామన్నపేట, జూలై 29 :** మూసి కలుషిత జలాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని బిఎస్పి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కత్తుల కాన్షీరామ్ అన్నారు. బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామకంఠం గుండా వెళ్లే ఆసిఫ్‌నగర్ కాలువ (మూసి కాలువ) ను బహుజన సమాజ్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం నుండి విడుదలయ్యే కలుషిత మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు మూసి ద్వారా నాగారం, తుమ్మలగూడెం, శోభనాద్రిపురం, నీర్నెముల, దుబ్బాక గ్రామాల మీదుగా ఈ ప్రాంతానికి చేరి ఆసిఫ్‌నగర్ కాలువలో ప్రవహిస్తునందున ఈ కలుషిత నీటితోనే రైతులు వరి, కూరగాయ పంటలు, ఇతర పంటలు చేయాల్సి వస్తుంది. దీనివల్ల నేలసారం దెబ్బ తినడమే కాకుండా, పండే పంటలు కూడా కలుషితమై రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అంతేకాకుండా పశువులు, గొర్లు, మేకలు, ప్రజల ఆరోగ్యానికీ తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. ఈ నీటిని తాకడానికే ప్రజలు భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని, బట్టలు ఉతకడానికి కూడా ఉపయోగించలేని స్థాయిలో కాలుష్యం ఉందని తెలిపారు. మునిపంపుల గ్రామ పరిధిలో ఈ కాలువకు అవతల ఉన్న సుమారు 500 ఎకరాల సన్నకారు రైతుల భూములకు చేరుకోవాలంటే రైతులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోందన్నారు. ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన రైతులు ఎకరం, రెండు ఎకరాలు, అర ఎకరం వంటి చిన్న భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారి జీవనాధారం ఈ సమస్యతో ప్రమాదంలో పడిందన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ఈ కాలువలో నీటి ప్రవాహం మరింత ఉద్ధృతంగా మారి రైతులు, వ్యవసాయ కూలీలు కాలువ దాటలేని పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. కలుషిత జలాల కారణంగా పాములు, విషజంతువులు అధికంగా సంచరిస్తుండటంతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కాలువపై వంతెన నిర్మిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అధికారాలు మారినా రైతుల కష్టాలు మాత్రం మారలేదని, హామీలు మాత్రమే మిగిలాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించకపోతే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి మండల, జిల్లా స్థాయిలో ఆందోళనలు నిర్వహించడంతో పాటు ఇరిగేషన్ శాఖ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయాల ఎదుట శాంతియుత ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఈ సమస్యను రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గ్యార శేఖర్, నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, మండల నాయకులు బెల్లి మల్లయ్య గౌడ్ పాటు స్థానిక రైతులు, రాములమ్మ ,లింగయ్య వెంకన్న సైదులు పాపయ్య రేణుక నిర్మలా ఎల్లమ్మ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేట సీఐ ఎం. రవి, ఎస్సై జి సతీష్‌లను సన్మానించిన గంగుల కృష్ణారెడ్డి





**తొలి అక్షరం/రామన్నపేట జూలై 29:** రామన్నపేట మండలానికి నూతన అధికారులుగా వచ్చిన సీఐ ఎం రవిఎస్సై జి సతీష్ లను మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మమ్మద్ జమీరుద్దీన్ అడ్వకేట్ ముత్యాల సత్తిరెడ్డి నాయకులు రాఘవుల అనంత కుమార్ కేశవదాసు వెంకటేశం ముక్కామల పాపయ్య కంచి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## గురు పూర్ణిమ సందర్భంగా ఇంటింటా శ్రీమద్భగవద్గీత పంపిణీ



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 29:** పాలకుర్ల శివయ్య గౌడ్ ఫౌండేషన్, చౌటుప్పల్ ఆధ్వర్యంలో గురు పూర్ణిమను పురస్కరించుకొని "ఇంటింటా శ్రీమద్భగవద్గీత" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి కుటుంబాలకు శ్రీమద్భగవద్గీత పుస్తకాలను ప్రసాదంగా పంపిణీ చేశారు.కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ పాలకుర్ల మురళి గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ, సంక్లిష్టమైన వేదాలను నాలుగు వేదాలుగా విభజించి, మహాభారతం, శ్రీమద్భాగవతం, పద్దెనిమిది మహాపురాణాలను రచించిన మహర్షి వేదవ్యాసుని సేవలు భారతీయ సంస్కృతికి చిరస్మరణీయమని కొనియాడారు.శ్రీమద్భగవద్గీత ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథమని, సత్యం, ధర్మం, ఆధ్యాత్మిక విలువలను ఆచరించేందుకు ప్రతిరోజూ భగవద్గీతను పఠించాలని ఆయన పిలుపునిచ్చారు. మానవ జీవనయానానికి భగవద్గీత ఒక దీపస్తంభమని, ఋషులు నిర్దేశించిన ధర్మమే ఈ విశ్వానికి ఆధారమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్థిక సహాయం అందించిన దైద రవీందర్




**తొలి అక్షరం/రామన్నపేట జులై 29:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రాల్లోని నాలుగో వార్డ్ కు చెందిన మందాస్ వెంకన్న (కరెంటు డిపార్ట్మెంట్) సతీమణి మందాసు నాగమణి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గురు పౌర్ణమి సందర్భంగా బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి దంపతులను సన్మానించినఆకుల కోటేశ్వర్ రమ్య దంపతులు చందపల్లి దేవాలయ అర్చకులు





**తొలి అక్షరం/రామన్నపేట జూలై 29:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో చందపల్లి దేవాలయ అర్చకులు ఆకుల కోటేశ్వర్ రమ్య దంపతులు గురు పౌర్ణమి సందర్భంగా వారి గురువు అయిన బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి దంపతులను ఘనంగా సన్మానించినారు. అనంతరం బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో మనం ఏ స్థానంలో ఉన్న విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రతిరోజు మనం మనస్ఫూర్తిగా తల్లి దండ్రులతో సమా నంగా వారిని పూజించాలని వారి యొక్క సేవలను ప్రతినిత్యం మనం గుర్తుకు చేసుకోవాలని తెలిపినారు. అనంతరం వారి ప్రియ శిష్యులు అయిన చందేపల్లి దేవాలయ అర్చకులు ఆకుల కోటేశ్వర్ రమ్య దంపతులను జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించినారు. అనంతరం బ్రహ్మశ్రీ బేతోజు. సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి చేతుల మీదుగా సర్వ కంకణం పండిట్ ఆకుల.కోటేశ్వర్ కి వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శశిధర్ పంతులు సామాజిక కార్యకర్త నోముల యాదగిరి గ్రామ పెద్దలు వల్లే. వెంకటరెడ్డి దంపతులు బత్తుల కోటీశ్వర్ రెడ్డి బత్తుల. సులోచన కోయగూర లక్ష్మమ్మ తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల యూనియన్ బ్యాంకులో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి

**- గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 29:** మునిపంపుల గ్రామపంచాయతీ పరిధిలోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్‌లో వినియోగదారుల అవసరాల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి బ్రాంచ్ మేనేజర్ శివకుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ, మునిపంపుల యూనియన్ బ్యాంకుకు ప్రతిరోజూ గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది వినియోగదారులు వస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు చిన్నారులతో వచ్చే ఖాతాదారులు మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.బ్యాంకు వంటి ప్రజాసేవా సంస్థలో కనీస మౌలిక సదుపాయాలైన పబ్లిక్ టాయిలెట్స్ ఉండటం అత్యంత అవసరమని, వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు యాజమాన్యం తక్షణమే స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు, ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్,పాలకవర్గం సభ్యులు యాదాసు లక్ష్మణ్ కుమార్,మేకల రాములు, మేకల జలందర్, కట్ట అరుణ్ కుమార్ గ్రామ ప్రజలు, బ్యాంకు వినియోగదారులు పాల్గొన్నారు.

## చలో దివిస్.. కాలుష్యం, నిరుద్యోగంపై కదం తొక్కిన యువకులు

**- సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారిన 'చలో దివిస్' ఉద్యమం**

**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 29:** స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని, పరిశ్రమల కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల యువకులు "చలో దివిస్" నినాదంతో ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఈ ఉద్యమానికి సంబంధించిన పోస్టర్లు, సందేశాలు ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియా వేదికల్లో వైరల్‌గా మారుతున్నాయి.చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం రెవెన్యూ పరిధిలోని దివిస్ పరిశ్రమలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, తగిన ఉద్యోగాలు ఇవ్వడం లేదని యువత ఆరోపిస్తోంది. అలాగే పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల వ్యవసాయ పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు శ్వాసకోశ సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వారు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల యువకులు ఏకతాటిపైకి వచ్చి "చలో దివిస్" ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. త్వరలో దివిస్ పరిశ్రమ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టే అవకాశమున్నట్లు కూడా ప్రచారం సాగుతోంది.స్థానిక మున్సిపాలిటీ కేంద్రం లో ఓ అడ్వకెట్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది

## బీజేపీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్‌గా బుడ్డ సురేష్‌ను ధ్రువీకరించాలని కమిషనర్‌కు వినతి



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 29:** చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు శ్రీమతి కాడారి కల్పన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ను కలిసి, 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ను బీజేపీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్‌గా అధికారికంగా ధ్రువీకరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, పార్టీ నిర్ణయం మేరకు బుడ్డ సురేష్‌ను ఫ్లోర్ లీడర్‌గా నియమించినట్లు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్‌లో పార్టీ తరఫున ఆయనను అధికారిక ఫ్లోర్ లీడర్‌గా గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, అలె చిరంజీవి, పోలేపల్లి ముత్యాలు, గుజ్జుల సురేందర్ రెడ్డి, కాసుల వెంకటేశం, కంచర్ల వెంకట్ రెడ్డి, కాడారి అయిలయ్య యాదవ్, తెలుకుంట్ల శ్రీధర్, సర్వేల్ గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు వంగాల రమాకాంత్ గౌడ్, బూత్ అధ్యక్షులు కాసోజు కనకాచారి, గోపి, కుంభ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ




**తొలి అక్షరం/మహాదేవాపూర్ జూలై 29:** వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ బుధవారం మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎస్పీ మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, రోడ్డు ప్రమాద కేసులకు సంబంధించిన స్వాధీనం చేసుకున్న వాహనాల స్థితిగతులు, వాటి పరిష్కార పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్టేషన్ రికార్డుల నిర్వహణ, కేసు రికార్డుల నవీకరణ, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించి, అన్ని రికార్డులను క్రమం తప్పకుండా నవీకరిస్తూ నిర్వహించాలని ఆదేశించారు.రౌడీ షీటర్లపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన ఆయన, వారిపై నిరంతర నిఘా కొనసాగిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులు, సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ వార్షిక తనిఖీలలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దవంగర మండల పిఆర్‌టీయు టీఎస్. నూతన కార్యవర్గ ఎన్నిక

**- అధ్యక్షులుగా గంగిశెట్టి రమేష్ , ప్రధానకార్యదర్శి మహమ్మద్ యాకుబ్ పాషా**



**పెద్దవంగర జులై 29 తొలి అక్షరం :** పి ఆర్ టీ యు టీ ఎస్ మండల శాఖ కార్యవర్గ ఎన్నిక జరిగింది ఈ ఎన్నికలో మండల అధ్యక్షులుగా గంగిశెట్టి రమేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ యకూబ్ పాషా ఎన్నుకోవడం జరిగింది. అసోసియేట్ అధ్యక్షులు గా టీ విద్యా సాగర్, మహిళా అసోసియేట్ అధ్యక్షులు గా ఎం వాణి, ఎం మహబూబీ ఉపాధ్యక్షులుగా . బాలరాజు, . ఉపేందర్, మహిళా ఉపాధ్యక్ష లు గా . రజిత, . హైమ, కార్యదర్శి.రవి, మహిళా కార్యదర్శి గా . ఉమా దేవి ఎన్నిక కావడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 లోపు అందరి ఉద్యోగ ఉపాధ్యాయులను ఓ పి ఎస్ లోకి తీసుకురాకుంటే ఉద్యమ కార్యాచరణ చేపడుతామని తెలిపారు. పెండింగ్ డి ఎ లు, పి ఆర్ సి లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్ల ముడి శ్రీధర్, కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ రెడ్డి, . చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి, వేణు మాధవ్, విద్యా సాగర్, .అంజయ్య, . రవి, . వెంకట శ్రీనివాస్, . బాలరాజు, వెంకటేశ్వర్లు, మహబూబ్ అలీ, వెంకటేశ్వర్లు, వాణి, ఉమాదేవి, రజిత, తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ గ్రోవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఘనంగా గురు పూజోత్సవం




**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 29:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గురు పూజోత్సవాన్ని చౌటుప్పల్‌లోని గ్రీన్ గ్రోవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు పుష్పగుచ్ఛాలు అందించి, పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో విద్యార్థులు గురువుల గొప్పతనం, గురు–శిష్య సంబంధం, భారతీయ సంస్కృతిలో గురువు స్థానం గురించి ప్రసంగాలు చేసి, పాటలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రుల తర్వాత జీవితానికి సరైన దిశను చూపించే వారు గురువులేనని అన్నారు. గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని, విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని నేర్పించే గురువుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సాదుపల్లి లక్ష్మి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని గురువులకు శుభాకాంక్షలు తెలియజేసి, గురు పూజోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.



# ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

**అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల సమస్యలను పట్టించుకోని బిఆర్ఎస్**

**ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మైనారిటీల పేరును వినియోగిస్తున్నారు**

**వరంగల్ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఇస్మాయిల్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ...గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం చెప్పుకోదగ్గ చర్యలు చేపట్టలేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మైనారిటీల పేరును వినియోగిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లింల ఖబ్రస్తాన్ కోసం మూడు ఎకరాల భూమిని, క్రైస్తవుల శ్మశానవాటిక కోసం మరో మూడు ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. కేవలం భూమి కేటాయించడమే కాకుండా ఆ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి రహదారి, ప్రహరీ గోడ, గేటు వంటి సౌకర్యాలతో అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వెల్లడించారు. అలాగే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చినా అమలు చేయలేదని ఇస్మాయిల్ విమర్శించారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, మైనారిటీల అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమకారిణి రహీమున్నిస బేగం మాట్లాడుతూ...గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అవసరాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. షాదీఖానా కోసం భూమి కోరినప్పటికీ సరైన స్పందన లభించలేదని, గతంలో కేటాయించిన స్థలాన్ని కూడా రద్దు చేశారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత షాదీఖానా నిర్మాణం కోసం భూమిని కేటాయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, సర్వే నంబర్ 579లో 25 గుంటల స్థలాన్ని షాదీఖానా కోసం కేటాయించిన సమయంలో, ఆ స్థలం అనుకూలంగా లేదని అప్పటి మైనారిటీ సంక్షేమ అధికారి మరో స్థలాన్ని కేటాయించాలని కోరడంతో జిల్లా కలెక్టర్ ఆ కేటాయింపును రద్దు చేశారని తెలిపారు. అనంతరం ఈ విషయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి రద్దు చేసిన స్థలాన్ని తిరిగి పునరుద్ధరింపజేసి, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) జారీ చేయించారని వెల్లడించారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎమ్మెల్యే మైనారిటీల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపారని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, వాస్తవానికి ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని నాయకులు తెలిపారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ నసీం జ, డివిజన్ అధ్యక్షులు జాఫర్, నాయకులు గౌస్ పాషా, జుబేదా బేగం, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.


# రావుల విమల్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల చిన్న మల్లరెడ్డి కుమారుడు రావుల విమల్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా, మృదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట టీ పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ వార్డు సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ రావుల తిరుపతి రెడ్డి, రావుల మహేష్ రెడ్డి రావుల శ్రీధర్ రెడ్డి, తదితరులు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# చిన్న చినుకులకే చిత్తడైన రోడ్డు

- అవస్థ పడుతున్న కూలీలు.
- చిన్నకొర్పోల్ ఊర చెరువు నుండి మర్లబాడ తండా రోడ్డు.
- ఆవేదన వ్యక్తం చేస్తున్న మూడు నవీన్ మర్లబాడ తండా.





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామ ఊర చెరువు నుండి మర్లబాడ తండా వెళ్లే దారి పరిస్థితి అంతా ఇంతా కాదు, చిన్న చిన్న చినుకులకే చిత్తడిగా మారింది. ఇకభారీ వర్షం పడలేదు ఐనా కాలినడకన వెళ్లే వారికి బైక్ పైన వెళ్లే వారికి, చాలా ఇబ్బందికరంగా ఉన్నది. రోడ్డు ప్రభుత్వాలు మారిన సర్పంచులు ఎక్కిన రోడ్ల పరిస్థితి మాత్రం అధ్యానం సామాన్య జనం బైక్ పైన వెళ్లే వారికి పాఠశాలకు స్కూలుకు వెళ్లే పిల్లలు, పనికి వెళ్లే కూలీలు, బావుల కాడికి వెళ్లేవాళ్లు రోడ్డుపైన నడవాలంటే పరిస్థితి కష్టతరంగా ఉంది. కనీస అవసరాలు అయినటువంటి రోడ్ల పరిస్థితిని మెరుగుపరచాల్సిన బాధ్యత సర్పంచ్, ప్రజలందరూ కోరుకునేది ఇదొక్కటే ఏ అభివృద్ధి చేసినా, చేయకపోయినా, కనీస అవసరాలైన అయినటువంటి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని మొరపెట్టుకుంటున్న గ్రామ ప్రజలు, తండావాసులు కోరుకుంటున్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మెరుగుపడాలి**

**వైద్యాధికారులతో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమీక్ష**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆర్ బి ఎస్ కే మరియు పలెదవాకాన వైద్య అధికారులతో మాతా శిశు ఆరోగ్య సేవలు, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం, సార్వత్రిక టీకాలు కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు( నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ), సీజనల్ వ్యాధులు తదితర వైద్య ఆరోగ్య సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల వారిగా మాతా శిశు సంరక్షణ సేవలు, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాలు, ఎన్సిడి కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య సంబంధిత అంశాలపై మెడికల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య అధికంగా పెరగాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెరిగే విధంగా ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అందుకు అనుగుణంగా ఏఎన్ఎంలు, ఆశాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు మెరుగ్గా ఉండాలన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని, నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. అసంక్రమిత వ్యాధుల బారిన పడ్డవారికి ఆరోగ్య సంబంధిత అంశాలను పాటించే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో ఆర్ బి ఎస్ కే బృందాలు వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలకు సంబంధించిన రిపోర్ట్ లను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు మరింత మెరుగ్గా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్మోహన్ రావు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీకృష్ణా రావు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ మురళి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో అశోక్ రెడ్డి, ప్రాథమిక ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్ బి ఎస్ కే అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం... చౌటుప్పల్ రోడ్ల దుస్థితిపై ప్రజలలో తీవ్ర ఆగ్రహం

- రోడ్డు దాటి అవతల పక్కకి పోవాలంటే ఒక గంట సమయం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు నాయకులు
- వర్షాలు పడుతున్న సమయంలో ఒకసారి వలిగొండ రోడ్డు దుస్థితి చూడండి
- మున్సిపల్ కమిషన్ గారు చైర్మన్ గారు, మీకు ఈ రోడ్ల దుస్థితి కనబడటం లేదా..?



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 29:** చౌటుప్పల్ పట్టణంలోని ప్రధాన రహదారులు ప్రజలకు నరకయాతనగా మారాయి. ఎక్కడ చూసినా గుంతలు, తవ్వకాలు, అసంపూర్తిగా వదిలేసిన రోడ్లు కనిపిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజు రోజుకూ రోడ్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఇప్పటికే రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు ప్రతిరోజూ భయాందోళనల మధ్య ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కొత్త రహదారుల నిర్మాణ పనులు చేపట్టిన ప్రాంతాల్లో కూడా సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. రోడ్లను తవ్విన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయకపోవడం, హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రాత్రి వేళల్లో హెచ్చరిక లైట్లు లేకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఏ దారిలో వెళ్లాలో కూడా స్పష్టమైన ఏర్పాట్లు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. ట్రాఫిక్ నిర్వహణలో కూడా సంబంధిత శాఖలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం, ప్రమాదాలను నివారించడం, రహదారి భద్రతపై దృష్టి పెట్టాల్సిన సమయంలో చలాన్లు విధించడానికే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లు సురక్షితంగా లేకపోతే చలాన్లు మాత్రమే విధించడం వల్ల సమస్యలు పరిష్కారం కావని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి, దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయాలని, కొనసాగుతున్న రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అభివృద్ధి అంటే కేవలం పనులు ప్రారంభించడం కాదు... వాటిని నాణ్యతతో, ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలగకుండా పూర్తి చేయడం కూడా అంతే ముఖ్యమని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు మించిన ప్రాధాన్యం మరేదీ లేదని, ఇకనైనా అధికారులు స్పందించి చౌటుప్పల్ రోడ్ల దుస్థితికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# చౌటుప్పల్ పరిశ్రమల్లో స్థానిక యువతకు 70% ఉద్యోగాలు కల్పించాలి

- **లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు తప్పవు**
- **డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, బీసీవై పార్టీ తెలంగాణ పి ఏ సి సభ్యులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో ఏర్పాటు చేయబడిన పరిశ్రమలు స్థానిక ప్రజల భూములు, వనరులు, రహదారులు, విద్యుత్, నీటి వంటి మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నప్పటికీ, అదే ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని బీసీ వై పార్టీ తెలంగాణ పి ఏ సి సభ్యులు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పరిశ్రమలు స్థాపన సమయంలో స్థానికులకు ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని ఆయన తెలిపారు. దీని వల్ల చౌటుప్పల్ పరిసర ప్రాంతాలకు చెందిన చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పారిశ్రామిక అభివృద్ధి స్థానిక ప్రజల అభివృద్ధికి దోహదపడాలి గానీ, స్థానికులను పక్కనపెట్టి కేవలం లాభాలకే పరిమితం కావడం సమంజసం కాదని అన్నారు. పరిశ్రమలు సామాజిక బాధ్యతతో వ్యవహరించి స్థానికులకు కనీసం 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంబంధిత ప్రభుత్వ శాఖలు పరిశ్రమల్లో కార్మిక భద్రత, అగ్నిమాపక భద్రత, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య ప్రమాణాలు మరియు చట్టబద్ధమైన అనుమతులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమల అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ ) నిధులను స్థానిక గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, యువత నైపుణ్యాభివృద్ధి, తాగునీటి సదుపాయాలు మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యానికి బీసీవై పార్టీ విజ్ఞప్తి ఏమిటంటే స్థానిక యువతకు న్యాయమైన ఉద్యోగ అవకాశాలు కల్పించి, సమాజంతో కలిసి అభివృద్ధి చెందాలి. స్థానికుల న్యాయమైన డిమాండ్లను విస్మరించే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నాలు, నిరసనలు మరియు చట్టబద్ధమైన ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిస్తూ, "ఉద్యోగం మీ హక్కు. మీ హక్కుల కోసం భయపడకుండా ముందుకు రండి. మాతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఉద్యమాల్లో పాల్గొనండి. మీ సమస్యలను మాకు తెలియజేయండి. స్థానిక యువతకు న్యాయం జరిగే వరకు బీసీవై పార్టీ మీకు అండగా ఉంటుంది," అని అన్నారు.



## ప్రత్యేక పూజలు నిర్వహించిన బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ గ్రామపంచాయతీ పాలకవర్గం



తొలి అక్షరం/రామన్నపేట జూలై 29: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, బోగారం గ్రామంలో రైతుల శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురవాలని మరియు గ్రామ ప్రజల సుఖశాంతి కోసం ఈ రోజు 29-07-2026, బుధవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నాభిశిల బొడ్రాయి వద్ద గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ , గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మహిళలు ప్రతి ఇంటి నుంచి బిందెడు నీరు, ఆవుపాలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు తీసుకువచ్చి నాభిశిల బొడ్రాయికి జలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పించి గ్రామ శ్రేయస్సు, రైతుల సంక్షేమం మరియు సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమై గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామపంచాయతీ కార్యదర్శి , గ్రామ పెద్దలు, వివిధ యువజన సంఘాల నాయకులు, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో 83.73 శాతం ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తి

### షాద్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,44,426 మంది ఓటర్లు

### 16,661 మంది ఓటర్ల డిజిటలైజేషన్ ఇంకా పెండింగ్



తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 29: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. జూలై 29 మధ్యాహ్నం 12 గంటల వరకు అందిన ఏఈఆర్ఓల నివేదిక ప్రకారం, నియోజకవర్గంలో మొత్తం 2,44,426 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,04,662 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజ్ అయ్యాయి. దీంతో 83.73 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది. మండలాల వారీగా పరిశీలిస్తే, కొందుర్గు లో 91.22 శాతం, కేశంపేటలో 90.15 శాతం, జిల్లేడ్-చౌదరిగూడలో 89.76 శాతం, ఫరూక్‌నగర్ రూరల్‌లో 88.29 శాతం, కొత్తూరులో 88.15 శాతం, నందిగామలో 86.69 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. కాగా, షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 65.13 శాతం మాత్రమే పూర్తవడంతో అక్కడ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,27,765 మంది ఓటర్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాగా, మొత్తం పురోగతి 93.18 శాతానికి చేరుకుంది. ఇంకా 16,661 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉంది. వీరిలో అత్యధికంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 10,847 మంది, ఫరూక్‌నగర్ రూరల్‌లో 2,148 మంది, నందిగామలో 1,567 మంది, కొత్తూరులో 1,086 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలను వేగవంతం చేస్తున్నారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్, డిజిటలైజేషన్ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌ఏలు పూర్తి సహకారం అందించాలని షాద్‌నగర్ ఆర్డీవో సరిత కోరారు.

## గురుపూర్ణిమ వేళ గురువులకు ఘన సన్మానం


### - న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో గురుభక్తికి నిలువెత్తు నిదర్శనం



తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 29: భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని మరోసారి చాటిచెబుతూ గురుపూర్ణిమ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని సత్యనారాయణస్వామి దేవాలయం ప్రాంగణంలో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో గురువుల సన్మాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్ తన గురువు బాలరాజ్ మాస్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం అకాడమీ విద్యార్థులు తమ కోచ్ అహ్మద్ ఖాన్‌తో పాటు బాలరాజ్ మాస్టర్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గురువులు, శిష్యులకు విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, ఆత్మవిశ్వాసాన్ని అందించేది గురువేనని పేర్కొన్నారు. గురువుల ఆశీస్సులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునే మార్గాన్ని చూపుతాయని, ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించి వారి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీకి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# చేగూర్‌లో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

### • సాయిబాబా సేవలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



తొలి అక్షరం/నందిగామ, జూలై 29: నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ సాయిబాబా దేవాలయంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా ఆశీస్సులు పొందారు. అనంతరం డీలర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి పర్వదినం గురువుల పట్ల కృతజ్ఞత, భక్తి, సేవాభావాన్ని చాటిచెప్పే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందాలని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, సర్పంచ్ సాలయ్య, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, సోలిపేట శ్రీనివాస్, పబ్బే ప్రవీణ్, ఎండీ ఖలీద్, మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, గిరి గౌడ్, లెంకపోతుల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పబ్బే సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, ఉపాధ్యక్షుడు మంగలి మహేష్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు



తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 29: గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ 6వ వార్డులోని సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆశీస్సులు తీసుకుని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్ రాజు నాయక్, బచ్చలి నరేష్, దిలీప్ కుమార్, కొప్పునూరి ప్రవీణ్ కుమార్, శివ ఎస్పీ, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు లత శ్రీశైలం గౌడ్, ముబారక్ అలీఖాన్, దేవాలయ అధ్యక్షుడు విజయ్ కుమార్, కమ్మదనం సుధాకర్, వెంకట్‌రాం రెడ్డి, శ్రీనివాస్, అమర్‌నాథ్ రెడ్డి, మహేందర్, చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్, బీవీఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సౌండ్ మైక్ సెట్‌ని బహూకరణ చేసిన రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్



తొలి అక్షరం :వలిగొండ జూలై 29: ప్రముఖ పారిశ్రామికవేత్త ఏలే చంద్రశేఖర్, గురు పౌర్ణమి రోజున వలిగొండ ప్రాథమిక స్కూల్ కి, 25వేల రూపాయల విలువ గల, మైక్ సెట్ ను ప్రధానం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో అన్ని విధాల పిల్లలకు అండదండగా ఉంటానని నేటి విద్యార్థులే రేపటి భావి భారత సంపదని ఈ సందర్భంగా మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాసు ఉపాధ్యాయుల బృందం, మరియు వివిధ నాయకులు కార్యకర్తలు, బందారపు లింగ స్వామి, రాచకొండ కృష్ణ, బోళ్ల సుదర్శన్, మైసోల రామ నర్సు, బచ్చు శ్రీనివాస్ కంతల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

## హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

### • యావజ్జీవ కారాగార శిక్ష విధించిన 16వ అదనపు జిల్లా కోర్టు

### • షాద్ నగర్ కోర్టు చరిత్రలోనే మొట్టమొదటి యావజ్జీవ కారాగార శిక్ష



తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 29: షాద్ నగర్ కోర్టు చరిత్రలోనే మొట్టమొదటిసారిగా భార్యను హత్య చేసిన కేసులో భర్తకు (నిందితునికి) యావజ్జీవ కారాగార శిక్ష విధించబడింది. కేసు వివరాల లోనికి వెళితే 2023 వ సంవత్సరంలో ఆమనగల్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య సంచలనం సృష్టించగా పోలీసులు క్రైమ్ నెంబర్ 85/2023 గా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మృతురాలి భర్తను నేరస్తునిగా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు . కేసు దర్యాప్తులో భాగంగా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు జె. వెంకటేశ్వర్లు, ఉపేందర్ రావ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిశంకర్ లు కేసును పూర్తిగా దర్యాప్తు చేసి బలీయమైన సాక్ష్యాధారాలను సేకరించారు. అనంతరం షాద్ నగర్ పట్టణములోని 16వ జిల్లా అదనపు కోర్టులో కేసుకు సంబంధించిన విచారణ ప్రక్రియ ప్రారంభం కాగా పోలీసులు ప్రవేశపెట్టిన బలీయమైన సాక్ష్యాలను జిల్లా కోర్టులోని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి కోర్టులో నిరూపించడంతో నిందితుడు వల్లపుదాస్ శ్రీనివాస్ కు 16వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎస్. స్వాతి రెడ్డి యావజ్జీవ కారాగార శిక్షతోపాటు 5000/- రూపాయల జరిమానా ఒకవేళ జరిమానా చెల్లించినట్లయితే మరొక ఆరు నెలల పాటు శిక్ష కాలాన్ని విధించారు. పోలీసులు ప్రవేశపెట్టిన బలీయమైన సాక్ష్యాలను కోర్టులో నిందితునికి వ్యతిరేకంగా తన చాకచక్యంతో నిరూపించి బలమైన వాదనలు వినిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. చంద్రశేఖర్ రెడ్డికి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సాక్షులను కోర్టులో సరైన సమయంలో ప్రవేశపెట్టి కేసు నిరూపితం కావడానికి తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన కోర్టు కానిస్టేబుల్ దివ్య వాణిని పోలీసు అధికారులు అభినందించారు.

## సాయిబాబా కృపతో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 29: గురు పౌర్ణిమ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి ఆశీర్వాదాలు అందజేశారు. గురు పూర్ణిమ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ సద్గురువుల ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్లు జి.టి. వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, బిక్షపతి, ప్రేమ్ కుమార్ గౌడ్, గుండు అశోక్, రాఘవేందర్ గౌడ్, పులిజాల నవీన్, వెంకటేష్, నవీన్, శ్రీకాంత్‌తో పాటు సాయిబాబా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఐ వీరబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య




తొలి అక్షరం/నందిగామ, జూలై 29: నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వీరబాబును నర్సప్పగూడ గ్రామ ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సీఐ వీరబాబుకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. నందిగామ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసులు సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు మాజీ ఉప సర్పంచ్ కట్న శేఖర్, కురుమ సంఘం అధ్యక్షుడు కట్న శ్రీనివాస్, బీరప్ప, శేఖర్, కృష్ణ, మహేందర్, యాదగిరి భూపాల్ శేఖర్ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గురువు చూపిన మార్గంలో నడవడం, సమాజానికి సేవే నిజమైన గురుదక్షిణ

### - గురు పౌర్ణమి సందర్భంగా షాద్‌నగర్ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 29: వేదవ్యాస మహర్షి, గురుపరంపరను స్మరించుకుంటూ, ఆమె మాట్లాడుతూ, గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసే అత్యంత పవిత్రమైన పర్వదినమని అన్నారు. జ్ఞానాన్ని అందించి సమాజ నిర్మాణానికి దోహదపడే గురువుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ గురువులను గౌరవిస్తూ వారు చూపిన సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. సద్గురు సాయిబాబా బోధించిన 'శ్రద్ధా సబూరి' సూత్రాలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకాలని పేర్కొంటూ, ప్రేమ, సేవ, త్యాగం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు..



## వేములకొండ గుట్ట డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన కూర వెంకట్ ముదిరాజ్



**తొలి అక్షరం :వలిగొండ, జులై 29:** గుట్ట డైరెక్టర్గా నాకు అవకాశం కల్పించిన, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాపై ఉంచిన విశ్వాసాన్ని, ప్రజల కొరకు దేవస్థాన అభివృద్ధి కొరకు కట్టుబడి ఉంటానని, ఈ సందర్భంగా మాట్లాడారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బత్తిని సహదేవ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, బత్తిని లింగయ్య, రవి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణిమ వేళ గురువుకు ఘన నివాళి..YBKCIలో భక్తిశ్రద్ధల వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 29:** గురుపౌర్ణిమ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ (YBKCI) ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు, గ్రాండ్ మాస్టర్ కీ.శే. ఎస్. మల్లేశ్ యాదవ్‌కు శిష్యులు ఘనంగా గురుపూజ నిర్వహించారు. చిన్నారులు, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు, శిక్షకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి గురువుపట్ల తమ భక్తి, గౌరవాన్ని చాటుకున్నారు. డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ మాట్లాడుతూ, గురువు జీవితానికి దిక్సూచి అని, జ్ఞానాన్ని అందించి విజయ మార్గంలో నడిపించే మహోన్నత వ్యక్తి గురువేనని అన్నారు. గురువు ఋణాన్ని ఎప్పటికీ మరవకూడదని, ప్రతి శిష్యుడు గురువును గౌరవించడం తన కర్తవ్యంగా భావించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉతేజ్, వినయ్, శ్రీను, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు, శిక్షకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుల పట్ల తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. గురుపౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

## కుండపోత వర్షాల వేళ హైదర్‌నగర్ ప్రజలకు అప్రమత్తతే రక్షణ కవచం

**ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదు... ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయాలి**

**ఎంసీపీఐ(యూ) హైదర్‌నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇక్రాన్ షేక్**

**తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్, వైరల్ జ్వరాలు, కరోనా ముప్పుపై ప్రజలకు కీలక సూచనలు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 29:** హైదరాబాద్‌ను అతలాకుతలం చేస్తున్న కుండపోత వర్షాల నేపథ్యంలో హైదర్‌నగర్ డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంసీపీఐ(యూ) హైదర్‌నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇక్రాన్ షేక్ అత్యవసర విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా రహదారులు పూర్తిగా నీటమునిగిపోతుండటంతో తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్ కనిపించకుండా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం విషాదంగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, బయటకు రావాల్సి వచ్చినా ప్రతి అడుగును అత్యంత అప్రమత్తంగా వేయాలని సూచించారు. రోడ్లపై నిలిచిన నీటిలో గుంతలు, మ్యాన్‌హోల్స్, విద్యుత్ ప్రమాదాలు దాగి ఉండే అవకాశమున్నందున వాహనదారులు, పాదచారులు వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.వర్షాకాలం ప్రారంభమైన వెంటనే జ్వరాలు, జలుబు, దగ్గు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇక్రాన్ షేక్ తెలిపారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, మరిగించిన నీరు తాగడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడడం ప్రతి కుటుంబం బాధ్యతగా భావించాలని సూచించారు. కొన్ని రోజులుగా కరోనా కేసులపై మళ్లీ చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించడం, చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, జ్వరం లేదా శ్వాస సంబంధిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు.

## PACS నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**తొలి అక్షరం/వలిగొండ, జులై 29:** ఈ రోజు వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పీఏసీఎస్ ఛైర్మన్‌గా శ్రీ గరిసె రవి గారికి మండల ప్రజలు గొప్ప బాధ్యతను అప్పగించారని తెలిపారు. ప్రజలు, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పదవికి గౌరవం తీసుకొచ్చేలా నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలందించాలని కోరారు. వలిగొండ మండల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే గారు తెలిపారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ, భువనగిరి నియోజకవర్గ సమగ్ర



అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా వలిగొండ మండల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, విద్య, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా భావించేలా పనిచేస్తామని, కార్యకర్తల బలమే తమ బలమని స్పష్టం చేశారు. పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీ గరిసె రవి గారు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని



పేర్కొన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీ తనంతో కూడిన సేవలను అందిస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ భీమానాయక్, వలిగొండ గ్రామ సర్పంచ్ శ్రీ కుంభం వెంకటపాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్ల మాధవి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బత్తిని సహదేవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాశం సత్తిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీమతి పద్మ అనంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సహకార సంఘ సభ్యులు, అధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు శుభాకాంక్షలు తెలియజేశారు..

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ రాజగోపుర నిర్మాణానికి విరాళం!

**గురుపౌర్ణమి పర్వదినాన రాజగోపుర నిర్మాణానికి రూ. 51,116/- విరాళం అందజేత**

**ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడమే మన అందరి లక్ష్యమని పిలుపునిచ్చిన ఆలయ ధర్మకర్త శ్రీకాంత్ రెడ్డి**

**దాతల కుటుంబాన్ని ఘనంగా అభినందించిన ఆలయ ధర్మకర్తలు ఏనుగుల వారి కుటుంబ సభ్యులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 29:** నిజాంపేటలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (శివాలయం) లో భక్తజనులు, దాతలు మరియు సేవకుల సంపూర్ణ సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాలయ రాజగోపుర నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ పవిత్ర అభివృద్ధి పనుల్లో భాగంగా, ఆషాడ పౌర్ణమి గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజాంపేట్



బండారీ లేఅవుట్ వాస్తవ్యులు కూనిశెట్టి శివరామలక్ష్మయ్య - నాగరాజకుమారి దంపతులు మరియు వారి కుమారుడు-కోడలు నందకిషోర్ - నాగసునీతా దంపతులు దేవాలయ రాజగోపుర నిర్మాణ నిమిత్తం రూ. 51,116/- (యాభై ఒక్కవేల నూట పదహార్లు) విరాళాన్ని భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్వాహకులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీకాంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అత్యంత విశేషంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. “మన నిజాంపేట్ గ్రామంలో వెలసిన ఈ స్వయంభూ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి ఆలయాన్ని కేవలం ఒక పూజా మందిరంగా కాకుండా, భావితరాలకు మన సనాతన ధర్మ సంస్కృతిని అందించే ఒక మహోన్నత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనేదే మా ప్రధాన ధ్యేయం. స్వామివారి కృపతో, గ్రామ ప్రజల మరియు భక్తుల విశేష సహకారంతో ఆలయాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తున్నాము. ఇందులో భాగంగానే చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక రాజగోపుర నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగడానికి దాతల భాగస్వామ్యం ఎంతో కీలకం. నేడు గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుకు వచ్చి పెద్ద మనసుతో విరాళం అందించిన కూనిశెట్టి శివరామలక్ష్మయ్య కుటుంబ సభ్యుల ఆప్యాయత ఎంతో అభినందనీయం. ఇలాంటి పుణ్య కార్యాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భక్తులు దాతలు మరింతగా ముందుకు వచ్చి ఆలయాభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాను. రాబోయే రోజుల్లో ఆలయంలో మరిన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహిస్తాము“ అని అన్నారు. ఆలయ పూజలు దాతలు తదితరులు పాల్గొన్నారు.

## కుండపోతలోనూ వీడని విధి నిర్వహణ


**● క్షేత్రస్థాయికి మల్కాజిగిరి ట్రాఫిక్-1 డీసీపీ రాహుల్ రెడ్డి ● వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో స్వయంగా తనిఖీలు ● జీహెచ్ఎంసీతో సమన్వయం ● చిన్న నిర్లక్ష్యానికీ తావివ్వొద్దు..ట్రాఫిక్ సిబ్బందికి కచ్చితమైన ఆదేశాలు ● ప్రాణాలు అమూల్యం..అప్రమత్తతే ఆయుధం ● అత్యవసరమైతేనే బయటకు రావాలని నగరవాసులకు విజ్ఞప్తి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై29:** హైదరాబాద్ మహానగరాన్ని ఎడతెరిపి లేని వానలు ముంచెత్తుతున్న వేళ మల్కాజిగిరి ట్రాఫిక్ విభాగం అప్రమత్తమైంది. వరుణుడు ఉగ్రరూపం దాల్చినా వెనక్కి తగ్గకుండా..ప్రజల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ట్రాఫిక్-1 డీసీపీ కె.రాహుల్ రెడ్డి (ఐపీఎస్) బుధవారం స్వయంగా రంగంలోకి దిగారు. వానను సైతం లెక్కచేయకుండా రహదారులపై కలియ తిరుగుతూ ట్రాఫిక్ కదలికలను ఆయన పర్యవేక్షించారు. ముఖ్యంగా నగరంలో వర్షపు నీరు నిలిచిపోయే (వాటర్ లాగింగ్) సున్నితమైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. **అడుగడుగునా సమన్వయం:** భారీ వర్షాల కారణంగా రోడ్లపై ఎక్కడా ట్రాఫిక్ స్తంభించిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను డీసీపీ ఆదేశించారు. రోడ్లపై నిలిచిన నీటిని యుద్ధప్రాతిపదికన మోటార్ల ద్వారా





తొలగించేందుకు ఇతర ప్రభుత్వ శాఖలతో (జీహెచ్ఎంసీ,డీఆర్ఎఫ్) నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా చూడాల్సిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులదేనని స్పష్టం చేశారు. **ప్రాణాలు అమూల్యం.. అప్రమత్తతే ఆయుధం:** వర్షాకాలం పూర్తయ్యే వరకు అధికారులంతా 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ రాహుల్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవి. విధి నిర్వహణలో ఏ చిన్న నిర్లక్ష్యం వహించినా అది పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. ప్రతి అధికారీ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి. ఆపదలో ఉన్నవారికి తక్షణమే స్పందించాలి అని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. **ప్రజలకు డీసీపీ విజ్ఞప్తి:** వర్షాల నేపథ్యంలో ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ కోరారు.

**బయటకు రావొద్దు:** భారీ వర్షాల సమయంలో అత్యవసరం అయితే మినహా ఇళ్ల నుంచి బయటకు రాకపోవడమే శ్రేయస్కరం. **సాహసాలు వద్దు:** నీరు నిలిచిన రహదారులు, లోతు తెలియని కల్వర్టులు, నాలాల గుండా ప్రయాణించొద్దు. **సహకరించండి:** ప్రయాణ సమయంలో ట్రాఫిక్ పోలీసుల సూచనలు విధిగా పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలి. **మీ సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం:** వాతావరణం ఎలా ఉన్నా, వర్షం ఎంత తీవ్రంగా కురుస్తున్నా.. ప్రజల భద్రత కోసం మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు అహర్నిశలు మీ సేవలో ఉంటారు. మీకు ఏ ఆపదొచ్చినా మేమున్నాం. -కె.రాహుల్ రెడ్డి, ఐపీఎస్ (డీసీపీ, మల్కాజిగిరి ట్రాఫిక్-1)



# రెండు భాగాలుగా అల్లు,అట్లీల రాకా మూవీ

### వేయికోట్ల బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.

# ఖో-ఖోలో ఏకశిల క్రీడాకారుల సత్తా




- విద్యార్థుల్లో సమగ్ర వికాసమే మా లక్ష్యం
- గౌరు తిరుపతి రెడ్డి, చైర్మన్, ఏకశిల విద్యాసంస్థలు
- సీబీఎస్‌ఈ క్లస్టర్7 పోటీల్లో ప్రథమ స్థానం
- తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన ఏకైక జట్టు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూలై29:** సీబీఎస్‌ఈ క్లస్టర్7 ఖో-ఖో ఛాంపియన్‌షిప్ బాలికల విభాగంలో హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలులోని ఏకశిల హైస్కూల్ క్రీడాకారిణులు అద్భుత ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని పాఠశాలలు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో విజేతగా నిలవడం ద్వారా, తెలంగాణ నుంచి జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన ఏకైక జట్టుగా ఏకశిల బాలికల జట్టు రికార్డు సృష్టించింది. **విజేతలకు ఘన సత్కారం:** విజేతగా నిలిచిన క్రీడాకారిణులను, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, విజేతల షీల్డ్‌ను అందజేశారు. **విద్యార్థుల్లో సమగ్ర వికాసమే మా లక్ష్యం:** విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.అందుకు అనుగుణంగానే పాఠశాలలో అత్యుత్తమ స్థాయి క్రీడా వసతులను కల్పిస్తున్నాం. జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు ఎనలేని గౌరవం తీసుకువచ్చిన బాలికలను, వారి వెనుక శ్రమించిన పీఈటీలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.**-గౌరు తిరుపతి రెడ్డి, చైర్మన్, ఏకశిల విద్యాసంస్థలు** ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా,వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. నర్సయ్య, నరేష్, రవీందర్, రజినీకర్, సుభాష్, రాజేష్, రజిత, రేణుకతో పాటు ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'రామాయణం' తర్వాత మరో మైథాలజీ..

### సాయి పల్లవి కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్!



సినిమా ఇండస్ట్రీలో సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఏకైక నటి సాయి పల్లవి. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో సౌత్ నుంచి నార్త్ వరకు అగ్ర హీరోయిన్‌గా దూసుకుపోతోంది. త్వరలో 'రామాయణం'లో సీతగా కనిపించనున్న ఈ సహజ నటి, మరో మైథాలజీ సినిమాకు కూడా ఓకే చెప్పినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. వివరాలు చూద్దాం.. ప్రత్యేకమైన పాత్రలతో సరికొత్త ట్రెండ్: ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లకు తమ వర్సటాలిటీని నిరూపించుకునే అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. కానీ సాయి పల్లవి మాత్రం కథల ఎంపికలో సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇక మీడియం రేంజ్ హీరోల నుంచి పాన్ ఇండియా సినిమాల వరకు, నటనకు స్కోప్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు బిజీ హీరోయిన్‌గా మారింది. వెండితెర సీతమ్మగా అలరించేందుకు సిద్ధం: ప్రస్తుతం ఆడియన్స్ అందరూ ఈ దీపావళికి థియేటర్లలోకి రాబోతున్న 'రామాయణం' సినిమా కోసం తీవ్ర ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇందులో సీతమ్మ పాత్రలో సాయి పల్లవి కనిపించబోతోంది. ఈ బాలీవుడ్ విజువల్ వండర్‌లో ఆమె పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో అని దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు చాలా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. 'తండేల్' తర్వాత మరో తెలుగు ప్రాజెక్ట్: తెలుగులో 'తండేల్' సినిమా తర్వాత సాయి పల్లవి కొత్తగా ఏ ప్రాజెక్ట్‌కూ సంతకం చేయలేదు. దీంతో ఆమె తదుపరి తెలుగు సినిమా ఏదోనని ఫ్యాన్స్‌లో ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా దర్శకుడు కిషోర్ తిరుమల ఆమెకు ఒక పవర్‌ఫుల్ కథ చెప్పినట్లు తెలుస్తోంది. ఇక 'అమ్మోరు' తరహా కథాంశంతో సాగే ఒక మైథాలాజికల్ కథకు సాయి పల్లవి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. క్యూలో ఉన్న సౌత్ ప్రాజెక్టులు: ఒకవైపు మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతికి జోడీగా ఒక సినిమా, అలాగే ధనుష్‌తో 'ఓమ్' అనే తమిళ చిత్రంలో నటిస్తూ సాయి పల్లవి బిజీగా ఉంది. ఇక ఈ కమిట్‌మెంట్స్ పూర్తి కాగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కే ఈ భారీ మైథాలజీ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. 'రామాయణం' తర్వాత సాయి పల్లవి కెరీర్‌లో రాబోతున్న వరుసగా రెండో మైథాలాజికల్ ఫిల్మ్ ఇది కావడం విశేషం. దేవుళ్ల కథ నేపథ్యం, భారీ బడ్జెట్‌తో తెరకెక్కే ఇలాంటి చిత్రాలలో సాయి పల్లవి తనదైన నటనతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ వార్త నిజమైతే సాయి పల్లవి ఫ్యాన్స్‌కు పండుగే అని చెప్పాలి.

# 8న గ్రాండ్‌గా టాక్సిక్ ట్రైలర్ లాంచ్ ప్లాన్




యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఈ సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు. యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో ఈ రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు.

# ఆదర్శకుటుంబం నుంచి సంపూర్ణ పాత్ర పరిచయం




విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బ్జడెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బ్జడెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.